

అంజుమన్ స్కూల్‌లో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ముషీరాబాద్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఎస్ఆర్‌డి సంస్థ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం భోలక్‌పూర్ డివిజన్‌లోని అంజుమన్ స్కూల్ ప్రాంగణంలో ఎస్ఆర్‌డీ స్వచ్ఛంద సంస్థ సహకారంతో నిర్మాణ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదిఆరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. తమ సంస్థ ఆధ్వర్యంలో మురికివాడ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం అన్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు శ్రీరాం, పూర్ణ, రాజశేఖర్, ఎస్ఆర్‌డి ప్రతినిధులు, శివరాణి, ఇందిరాభారతి, వెంకటేశ్వరి, బీఆర్ఎస్ నాయకుడు మున్వర్‌చాంద్ పాల్గొన్నారు.

'దిశా' సభ్యుడిగా నర్సింహ నియామకం



నర్సింహ

ముషీరాబాద్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ జిల్లా అభివృద్ధి సమన్వయ, పరివేక్షణ కమిటీ (దిశా) సభ్యుడిగా భోలక్‌పూర్‌కు చెందిన బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందగిరి నర్సింహ నియమితులయ్యారు. ఆయనకు కమిటీ చైర్మన్, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి నియామక పత్రాన్ని ఆదివారం అందజేశారు. అనంతరం భోలక్‌పూర్‌లో విలేకరుల సమావేశంలో నర్సింహ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అర్హులైన ప్రజలు పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు.

సమగ్ర సర్వేతో బీసీలకు న్యాయం



సర్వేలో పాల్గొన్న ఎం.కళావతి

ముషీరాబాద్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): సమగ్ర కుటుంబ సర్వేలో బీసీలకు న్యాయం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం ముషీరాబాద్ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు ఎం.కళావతి అన్నారు. సర్వేను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న నేతలను రాజకీయంగా బీసీలు దెబ్బకొడతారని ఆమె హెచ్చరించారు. ముషీరాబాద్‌లో ఆదివారం ఇంటింటి సర్వే కార్యక్రమంలో పాల్గొన్న కళావతి మాట్లాడుతూ... సర్వే ద్వారా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందడంతో పాటు బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయా రంగాల్లో మేలు జరుగుతుందన్నారు. సర్వేకు అందరూ సహకరించాల ని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు మహేశ్వరి, శివాణి, బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

జార్జిరెడ్డి పీడీఎస్‌యూ గ్రేటర్ కమిటీ నియామకం

రాంనగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జార్జిరెడ్డి పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా ఎం.వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.అంజి, ఉపాధ్యక్షులుగా రుక్మత్‌పాషా, ప్రశాంత్, సతీష్, సహాయ కార్యదర్శులుగా కోటేశ్వర్, శివకుమార్, కోశాధికారిగా ధనుష్‌తో పాటు మరో 15 మందితో కమిటీని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.నాగేశ్వర రావు, సుమంత్‌లు తెలిపారు. జార్జిరెడ్డి పీడీఎస్‌యూ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సభ్యులు వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల డిమాండ్ల సాధన కోసం పోరాడతామన్నారు.

జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకోవాలి



ఇంటర్వ్యూ చేస్తున్న కంపెనీ ప్రతినిధులు

రాంనగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ అవకాశాల కోసం విద్యార్థులు జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగావకాశాలు పొందాలని అంబేడ్కర్ విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ సరోజ వివేక్ సూచించారు. బాగ్‌లింగంపల్లిలోని కళాశాల ఆవరణలో బీజ్ ప్లస్ 4యు కంపెనీ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్‌మేళాలలో డిజిటల్ మార్కెటింగ్, గ్రాఫిక్స్ డీజైనర్, సేల్స్ కోర్సుల్లో శిక్షణ పొందిన విద్యార్థులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులకు అపాయింట్‌మెంట్ ఆడర్లు అందజేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న దొంతి రాజేష్

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

రాంనగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) రాష్ట్ర అధ్యక్షుడు దొంతి రాజేష్ డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో, కేంద్ర కార్మిక సంఘం నేతలతో చర్చించకుండానే నాలుగు లేబర్ కోడ్స్‌ను ఆమోదించడం సరైంది కాదన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీయూసీఐ 3వ తెలంగాణ రాష్ట్ర మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుళజాతి కంపెనీల దోపిడీకి అనుకూలంగా చట్టాలను సవరణ చేయడం దారుణమన్నారు. కార్మిక, కర్షక కేంద్ర సంఘాలు ఈనెల 26న తలపెట్టిన హెచ్చరిక ఆర్డీలను అధికారులకు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చార్లెస్ జార్జి, ఏపీ అధ్యక్షుడు మరీద్ ప్రసాద్, కర్నాటక కార్యదర్శి బసవలింగప్ప, ఏఐకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సుదమల్ల భాస్కర్, కార్యదర్శి మాన్య బుజేందర్, రుద్రంగి సుధా, మహ్మద్ కాశీ, యాకయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చిక్కడపల్లి: ఆజామాబాద్ డివిజన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ విజయభాస్కర్ తెలిపారు. వైఎంసీఏ 11 కేవీ ఫీడర్ పరిధిలోని నారాయణగూడ బ్లడ్‌బ్యాంక్, లింగంపల్లి, వాటర్‌వర్క్స్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి 1 గంట వరకు, బసంత్‌కాలనీ పరిధిలోని వైశ్యహాస్టల్, వెంకటరమణ థియేటర్ ప్రాంతాల్లో 11 నుంచి 1 గంట వరకు, ఫీవర్ ఆస్పత్రి పరిధిలోని అంజయ్యక్వార్టర్స్, తెలంగాణ యువతి మండలి ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ తెలిపారు.

సేవ సరే.. సదుపాయాలేవి?

సమస్యల వలయంలో చిక్కడపల్లి 'మీ సేవ' కేంద్రం



మెట్ల మార్గంలో వేలాడుతున్న రేకులు

చిక్కడపల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి మున్సిపల్ మార్కెట్‌లో ఉన్న మీ సేవ కార్యాలయంలో సమస్యలు తిష్ట వేశాయి. వివిధ పనుల నిమిత్తం మీసేవ కార్యాలయంలోకి వెళ్లే పని పూర్తయ్యే వరకూ ముక్కు మూసుకుని ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఆఫీసులో తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతోంది. దుర్వాసన కారణంగా మొదటి అంతస్థులో ఉన్న మీ సేవ కార్యాలయంలోకి వెళ్లలేని పరిస్థితి. మెట్లపైన ఉన్న ప్లాస్టిక్‌రేకులు సగం విరిగి వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. ఎప్పుడు ఏ రేకు విరిగిపడుతుందోనని భయం భయంగా లోపలికి వెళ్తున్నారు. కార్యాలయం లోపల భాగంలోని ఫాల్స్ సీలింగ్ సైతం శిథిలావస్థలో ప్రమాదకరంగా ఉంది. రెండేళ్లుగా పరిస్థితి ఇలాగే ఉన్నా పట్టించుకునే వారే కరువయ్యారని మీసేవ కేంద్రం ఇన్‌చార్జి ముత్యాలు చెబుతున్నారు. ముఖ్యంగా సిబ్బందికి తాగునీటి సమస్య కూడా ఉందని తెలిపారు. టాయిలెట్ సౌకర్యం లేకపోవడంతో మహిళా సిబ్బందికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందిం చి మీసేవా కేంద్రంలో సమస్యలు పరిష్కరించాలని సిబ్బంది కోరుతున్నారు.

ప్రభుత్వం పట్టించుకోవడం లేదు



గతేడాది నుంచి అప్పటి ప్రభుత్వం, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, అధికారులకు విజ్ఞప్తి చేశాము. అయినా సమస్యల గురించి పట్టించుకోవడం లేదు. పలుమార్లు కౌన్సిల్‌లో కూడా ప్రస్తావించాము. ఆఫీసుకి వెళ్లే మెట్లపైనుంచి వేలాడుతున్న రేకులు ప్రమాదకరంగా ఉన్నాయి. సమస్య తక్షణమే పరిష్కరించకపోతే ధర్నాకు దిగుతాం. - పావనివినయ్‌కుమార్, కార్పొరేటర్ గాంధీనగర్

ఓటరు నమోదుకు విశేష స్పందన



రాంనగర్‌లో ఓటరు నమోదు కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది

రాంనగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అంబర్‌పేట సర్కిల్ పరిధిలోని అంబర్‌పేట నియోజకవర్గంలో రెండు రోజుల పాటు నిర్వహించిన కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని డీఎంసీ మారుతి దివాకర్ పేర్కొన్నారు. ఆదివారం నారాయణగూడలోని రెడ్డి కాలేజీలోని పలు పోలింగ్ బూత్‌లలో ఓటరు నమోదును ఆయన పరిశీలించారు.

- ముషీరాబాద్ నియోజకవర్గంలో ఓటరు నమోదు ఉత్సాహంగా సాగిందని సర్కిల్ డీఎంసీ మహమ్మద్ ఖాజామోహినుద్దీన్ తెలిపారు. త్వరలో ఓటరు తుది జాబితా వెలువడనున్నదని తెలిపారు.
- భోలక్‌పూర్ డివిజన్‌లో జీహెచ్ఎంసీ అధికారులు చేపట్టిన ఓటరు నమోదు కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు.
- **బర్కత్‌పుర:** ఓటు నమోదు కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమాదేవి కోరారు.కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, నాయకులు భీమ్‌రాజ్, ఆర్.సంతోష్, కృష్ణ, రవియాదవ్, ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటి

చిక్కడపల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటి అన్నారు. ఉన్నతమైన విద్య, ఆరోగ్యవంతమైన పోటీ, సామాజికాంశాలపై అవగాహన పెంచుకుంటే సమాజానికి మేలు చేకూరుతుందని ఆయన వివరించారు. చిక్కడపల్లిలోని పెండేకంటి న్యాయ కళాశాల నిర్వహించిన పెండేకంటి వెంకటసుబ్బయ్య జ్ఞాపకార్థ మూట్‌కోర్ట్ పోటీల సందర్భంగా ఆదివారం సాయంత్రం కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవాదవృత్తిలో వృద్ధి చెందాలంటే పటిష్టమైన న్యాయశాస్త్ర సాధన అవసరమన్నారు. నల్సార్ యూనివర్శిటీ రిజిస్ట్రార్ డా. ప్రొ. నిముషకవి వాసంతి మాట్లాడుతూ విద్యార్థులకు రాజ్యాంగం, న్యాయస్థాన కట్టుబాట్లను గురించి తెలిపారు. మూట్‌కోర్ట్ పోటీలవలన వారు ప్రతివాదాలను మెరుగుపర్చుకోవచ్చునని విద్యార్థులకు వివరించారు. ఉస్మానియా యూనివర్శిటీ డీన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ లా హెడ్ ప్రొ.డా.బి.విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రణాళికాబద్ధమైన విద్యాసాధనను అవలంబించుకోవాలని సూచించారు. కార్యక్రమానికి వాసవి విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి ఎం.ఆనంద్‌కుమార్ అధ్యక్షత వహించగా కళాశాల ప్రిన్సిపాల్ పి.అరవింద, అధ్యాపకులు, పోటీదారులు పాల్గొన్నారు.

వర్గరహిత పోరాటాలే అమరులకు నివాళి

సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర నాయకులు అశోక్ గయాల్



సమావేశంలో మాట్లాడుతున్న అశోక్ గయాల్

నల్లకుంట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): వర్గరహిత పోరాటాలే అమరులకు అర్పించే నిజమైన నివాళి అని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర నాయకులు అశోక్ గయాల్ పేర్కొన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని ఓంకార్ భవన్‌లో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చంద్ర పుల్లారెడ్డి వర్థంతి కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి ఆరేల్లి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అశోక్ గయాల్, ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి బి.భాస్కర్, ఐఎఫ్‌టీయు రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ్‌లు చంద్ర పుల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చంద్ర పుల్లారెడ్డి చేసిన ప్రతిఘటన పోరాటాలను వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వరలయ్య పీవోడబ్ల్యూ అధ్యక్ష, కార్యదర్శులు సరళ, సుభద్ర, సాంబ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జి.బాలచంద్రశేఖర్‌రెడ్డి

498ఏ, గృహహింస చట్టాలను రద్దు చేయాలి

బీబీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బాలచంద్రశేఖర్‌రెడ్డి

రాంనగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పురుషుల హక్కులను కాలరాస్తున్న 498ఏ, గృహహింస, ఎంసీ, డీవీసీ చట్టాలను రద్దు చేయాలని భార్యా బాధితుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.బాలచంద్రశేఖర్‌రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మహిళల భద్రత కోసం కేంద్రం తీసుకొచ్చిన ఈ చట్టాలను దుర్వినియోగం చేస్తూ పురుషుల జీవితాలతో కొందమంది చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. ఆదివారం భార్యా బాధితుల సంఘం ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంత మంది భార్యలు చట్టాలను తమకు అనుకూలంగా మలచుకుని భర్తలను వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ చట్టాల రద్దు కోసం తమ సంఘం తరపున న్యాయపరంగా పోరాటం చేస్తున్నామన్నారు. త్వరలో నగరంలో 20 వేల మంది భార్యా బాధితులతో 2కె వాక్ నిర్వహించి భర్తలు అనుభవిస్తున్న బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. త్వరలో సంఘం కమిటీలను వేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు రాజేష్, సందీప్ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక



మాట్లాడుతున్న పూస నరసింహ్మాబెస్త

నల్లకుంట, నవంబరు 10 ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో రిటైర్డ్ అయిన 36 వేల మంది ఆర్టీసీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని రాష్ట్ర ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. నగరంలోని సెంట్రల్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఎన్నికల్లో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా రాజయ్యగౌడ్ (కరీంనగర్), కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఆనందంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ సిటీ రిజియన్ అధ్యక్షుడు పూస నరసింహ్మాబెస్త అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. రిటైర్డ్ అయిన ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం పెన్షన్ స్కీమ్, తెల్లరేషన్ కార్డులు అమలు చేయాలని, సెమీలగ్జరీ బస్సుల లో ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శులు బి.రాంచందర్, జి.ఆంజనేయులు, చెన్నారెడ్డి, బి.ఎల్.నారాయణ, హైదరాబాద్ సిటీ రిజియన్ కార్యదర్శి వి.కృష్ణ పాల్గొన్నారు.

ఈట్ రైట్ ఫుడ్ అంశంపై 18 నుంచి జాతీయ సదస్సు

చిక్కడపల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): వినియోగదారుల సంఘాల పక్షాన ఈనెల 18, 19 తేదీల్లో నిజామాబాద్‌లో జరిగే కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) 'ఈట్ రైట్ ఫుడ్' అంశంపై వినియోగదారుల జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు వినియోగదారుల మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి తెలిపారు. ఆదివారం గోల్కొండ చౌరస్తాలోని మండలి కార్యాలయంలో ఆయన మాట్లాడారు. హానికరమైన ఆహారం, కూల్‌డ్రింక్స్, జంక్ ఫుడ్స్ అతి మద్యం వల్ల తెలుగు రాష్ట్రాల్లో కాలేయ వ్యాధులు తారాస్థాయికి చేరినట్లు పత్రికల్లో కథనాలు కూడా వస్తున్నాయన్నారు.



ఉత్తమ కవితా బహుమతిని అందుకుంటున్న మాధవీలత

ప్రజాకవి కాళోజీని స్ఫూర్తిగా తీసుకోవాలి

రవీంద్రభారతి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రజాకవి కాళోజీని ఈతరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని వక్తలు అన్నారు. ఆదివారం రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలుగు టెలివిజన్ రచయితల సంఘం, భారత్ కల్చరల్ అకాడమీల సంయుక్త ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజీ స్మారక జాతీయ స్థాయి కవితా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కవులు తమ కవితలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా రసమయి సంస్థ అధినేత డా.ఎం.కె. రాము హాజరై కవులను సత్కరించి అభినందించారు. అంతకుముందు 150మంది కవులు కాళోజీపై కవితలను చదివారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు.

విద్యారంగం సమస్యలను పరిష్కరించాలి

ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ నేతలు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న స్టూడెంట్ ఫెడరేషన్ నేతలు

నల్లకుంట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యారంగం సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ నేతలు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫెడరేషన్ నాయకులు ఆవుల నాగరాజు, ఎన్.రాజశేఖర్, హరీష్, ఆనంద్, విశాల, కుమార్, హేమంత్, సాయికుమార్, లక్ష్మికాంత్‌లు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీలు, యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బోధన, బోధనేతర సిబ్బందిని నియమించాలన్నారు. ఉపాధ్యాయుల కేటాయింపులలో డిప్యూటేషన్ విధానాన్ని రద్దు చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్‌లో పెరిగిన మెస్ చార్జీలను తక్షణమే అమలు చేస్తూ నాణ్యమైన భోజనం, మంచినీరు అందించాలన్నారు. సంక్షేమ హాస్టల్స్, గురుకులాల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించాలన్నారు. యూనివర్సిటీలలో తక్షణమే 1977 ప్రొఫెసర్ల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయాలని, పీజీ విద్యార్థులకు నెలకు రూ.5 వేల రూపాయలు, పీహెచ్‌డీ విద్యార్థులకు రూ.10 వేల రూపాయల స్కాలర్‌షిప్ మంజూరు చేయాలన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజు దోపిడీ అరికట్టేందుకు ఫీజుల నియంత్రణ చట్టాన్ని చేయాలన్నారు.

ప్రజల గుండెల్లో టీడీపీ ఎల్లప్పుడూ ఉంటుంది

పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు



టీడీపీ సభ్యత్వం అందజేస్తున్న పి.సాయిబాబా, బక్క నర్సింహులు

రాంనగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజల గుండెల్లో ఉంటుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు, టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు పి.సాయిబాబాలు అన్నారు. ఆదివారం రాంనగర్ డివిజన్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయం చౌరస్తా వద్ద టీడీపీ మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీకి నిస్వార్థమైన కార్యకర్తలే నిజమైన బలం అని అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో సభ్యత్వాన్ని పార్టీ ఇచ్చిన టార్గెట్ ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి 5 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి నల్లెల కిషోర్, నాయకులు బోసు, కట్ట రాములు, ఎస్.ప్రకాష్, చంద్రమోహన్, శివకృష్ణ, ఉదయ్‌గుప్తా, శంకర్, భవానీ శ్రీనివాస్, ప్రదీప్‌గౌడ్, శక్తిప్రేమ్, సుక్రవేది, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడి అమానుష చర్య

ఎమ్మెల్యే ముఠా గోపాల్

రాంనగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయలతో కూడిన దళితబంధు పథకం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హుజురాబాద్‌లో దళితులు చేసిన ఆందోళనకు మద్దతుగా వెళ్లిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై పోలీసులు విచక్షణారహితంగా దాడులు చేయడం అమానుష చర్య అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేపై దాడి చేసిన పోలీసులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ దాడిని ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాలని కోరారు. ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాని సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే గద్దె దిగాలన్నారు. ప్రజలకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై పోలీసులు విచక్షణారహితంగా దాడి చేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలపై స్పందించాల్సిన బాధ్యత ప్రతిపక్ష పార్టీలకు ఉంటుందన్నారు. సీఎంకు చిత్తశుద్ధి ఉంటే దళితబంధు పథకం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

డ్రైనేజీ పైప్‌లైన్ పనుల పరిశీలన



బాగ్‌అంబర్‌పేట డివిజన్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద కొనసాగుతున్న డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను కార్పొరేటర్ పద్మావెంకటరెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జలమండలి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

\- రాంనగర్, ఆంధ్రజ్యోతి.

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్



కె.లక్ష్మణ్‌ను సన్మానిస్తున్న బిజ్జి కనకేష్ కుమార్ తదితరులు

ముషీరాబాద్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం బీజేపీ జాతీయ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా డాక్టర్ కె.లక్ష్మణ్ నియమితులైన సందర్భంగా భోలక్‌పూర్‌కు చెందిన ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజ్జి కనకేష్‌కుమార్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ విధానాలకు విసుగుచెందిన ప్రజలు ప్రధాని చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా బీజేపీకి మద్దతు పలుకుతున్నారన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గసభ్యుడు పూస రాజు, నర్సింగ్‌రావు, ఉమేష్, సాయిచంద్ పాల్గొన్నారు.

● ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

చిక్కడపల్లి: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డా.కె.లక్ష్మణ్ అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లోని దప్పు ఎల్లయ్యబస్తీలో నల్ల పోచమ్మ తల్లి ఆలయం పునర్నిర్మాణ కార్యక్రమాన్ని కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్‌తో కలిసి ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. ప్రతీ వ్యక్తి ఆలయాలను సందర్శించాలన్నారు. బస్తీ అధ్యక్షులు రాజయ్య, పూస రాజు, వినయ్‌కుమార్, రత్నసాయిచంద్, గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్, నర్సింగ్‌రావు, సత్తిరెడ్డి, డీఎస్‌రెడ్డి, బాలకృష్ణ, నవీన్, శ్రీనివాస్, ఆనంద్‌రావు, సత్యం, బంటి , నీరజ్, జ్ఞానేశ్వర్, భాస్కర్, దినేష్ తదితర బీజేపీ నేతలతోపాటు స్థానికులు సురేష్, రోహిత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే హాస్టల్స్ మెస్ చార్జీల పెంపు

మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య



మాట్లాడుతున్న మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య, పక్కన వేముల రామకృష్ణ తదితరులు

రాంనగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): బీసీ విద్యార్థి సంఘం చేసిన ఉద్యమాలు, పోరాటాల వల్లనే బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్‌కు మెస్‌చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని, ఈ ఘనత విద్యార్థులదేనని మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలు, డిమాండ్ల పరిష్కారం కోసం బీసీ విద్యార్థి సంఘం నిరంతరం పోరాటం చేయాలని సూచించారు. ఆదివారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. మెస్‌చార్జీలు పెంచాలని ధర్నాలు, ర్యాలీలు నిర్వహించడంతో ప్రభుత్వం స్పందించిందన్నారు. రాష్ట్రంలోని 7 లక్షలా 60 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎంలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశానికి అధ్యక్షత వహించిన వేముల రామకృష్ణ మాట్లాడుతూ బీసీ విద్యార్థి సంఘం విద్యార్థుల డిమాండ్ల సాధన కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జి.మల్లేష్ వీరన్న, సి.రాజేందర్, అనంతయ్య, రుషికుమార్, నిఖిల్‌పటేల్, బాలయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.